కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఖండేబల్లూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

- ఎట్లుండె తెలంగాణ ఎట్లయ్యింది..?
- మరోసారి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- జుక్కల్‌లో ఎన్నికల ప్రచారం

నిజాంసాగర్, నవంబర్ 18: 'తెలంగాణ రాష్ట్రం అప్పుడెంట్లుడే..? ఇప్పుడెంట్లయ్యింది.. అభివృద్ధి కేవలం కేసీఆర్‌తోనే సాధ్యం' అని జుక్కల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. జుక్కల్ మండలంలోని లాడేగావ్, పెద్ద ఏడ్గి, బిజ్జల్‌వాడి, కత్తల్‌వాడి, చండేగావ్, మాదాపూర్, హంగర్గా, నాగల్‌గావ్, పడంపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని, దీంతో కేసీఆర్ సీఎం అవుతారని తెలిపారు. పదేండ్ల కింద నియోజకవర్గం ఎట్లుండె..? ఇప్పుడు ఎట్లయ్యిందో మీరే ఆలోచించాలని, అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు, గ్రామాల్లో శ్మశాన వాటికలు, కంపోస్టు షెడ్లు, ప్రకృతి వనాలు, ప్రతి పంచాయతీకి ట్రాక్టర్, ట్యాంకరు, రెండు వేల రూపాయల పింఛన్, రైతు బీమా కింద రైతు మృతి చెందితే వారి కుటుంబానికి ఐదు లక్షలు అందజేయడం, రైతు పెట్టుబడి ఎకరాకు పది వేలు మరో మారు అధికారంలోకి వస్తే విడుతల వారీగా 16వేల రూపాయలు అందజేయనున్నామని తెలిపారు. బిచ్కుందలో వంద పడకల దవాఖాన, డయాలసిస్ కేంద్రం, ప్రతి గ్రామంలో పల్లె దవాఖాన, పిట్లంలో 30పడకల వైద్యశాల, ప్రతి మండలానికి జూనియర్ కాలేజీ, బిచ్కుంద, మద్నూర్‌లో డిగ్రీ కళాశాల, ప్రతి గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పించుకున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకే తాను ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి సేవ చేసేందుకు వచ్చానని అన్నారు. అందుకే మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక..

రోజు రోజుకూ జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోంది. ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో పర్యటిస్తుంటే ఓటర్లు మంగళ హారతులు, బ్యాండు మేళాలతో స్వాగతం పలుకుతున్నారు. ఖండేబల్లూర్ గ్రామంలో సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడంతో ఎమ్మెల్యే షిండే వారికి కండువా వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే కర్ణాటక రాష్ట్రంలో పట్టిన గతే మనకు పడుతుందని ప్రజలు వాపోతున్నారు. కార్యక్రమంలో నాయకులు నీలూపటేల్, మాధవ్‌రావ్‌దేశాయ్, సాయాగౌడ్, బొల్లి గంగాధర్, శివానంద్, నీలూపటేల్ ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

యువకులు సైనికుల్లా పనిచేయాలి

బిచ్కుంద, నవంబర్ 18: ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం యువకులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే హన్మంత్ షిండే తనయుడు, యువ నాయకుడు హరీశ్‌షిండే అన్నారు. నియోజకవర్గంలోని యువకులతో బిచ్కుందలో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మరోసారి షిండే గెలుపు కోసం కృషిచేయాలన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గంలోని యువకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌షిండే

మరోసారి

బీఆర్ఎస్‌దే అధికారం

జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

మగ్దుంపూర్‌లో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నిజాంసాగర్, నవంబర్18: ఏ గ్రామంలో చూసినా బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని, బీఆర్ఎస్ మరోమారు అధికారంలోకి రావడం ఖాయమని జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. శనివారం మహ్మద్‌నగర్ మండలంలోని గాలీపూర్, మగ్దుంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని, ఎమ్మెల్యేగా హన్మంత్‌షిండేను మరోమారు గెలిపించుకుందామని, దీంతో కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అందజేయని సంక్షేమ, అభివృద్ధి పథకాలు బీఆర్ఎస్ అందజేస్తున్నదని చెప్పారు. మరోమారు సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా హన్మంత్‌షిండే విజయం సాధిస్తే విడుతల వారీగా పింఛన్లను పెంచనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి చేరడంతో వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు చందర్, లక్ష్మీనారాయణ, లక్ష్మారెడ్డి, రెడ్యానాయక్, రాంచందర్, శ్రీధర్‌రెడ్డి, నారాయణ, కాశయ్య, మహేందర్, ఇఫ్తాకర్, మనీష్‌రెడ్డి, మైత్రీ సాయాగౌడ్, సురేశ్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

డోంగ్లీ, నవంబర్ 18: మండలంలోని లింబూర్ గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని నాయబ్ తహసీల్దార్ రాచప్ప శనివారం పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఓటర్లకు బీఎల్వో సురేశ్‌తో కలిసి ఓటరు స్లిప్పులను అందజేశారు. వారితోపాటు లింబూర్ పాఠశాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సురేశ్ ఉన్నారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పిట్లం మండలం అన్నారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం



పెద్దకొడప్‌గల్ మండలం బేగంపూర్‌లో..

పిట్లం/ పెద్ద కొడప్‌గల్, నవంబర్ 18: గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం ఊపందుకున్నది. శనివారం పలువురు నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. పిట్లం మండలంలోని గౌరారం తండాలో గిరిజన నాయకులు బాబూసింగ్, రవీందర్‌నాయక్, అన్నారంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నారం వెంకట్‌రాంరెడ్డి, సర్పంచ్ కాశీరాం, పిట్లంలో రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నవీన్, రవిచంద్ర, బాబూమేస్త్రి, లక్ష్మణ్, నవీన్, ఉప సర్పంచ్ ఇబ్రహీం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పెద్దకొడప్‌గల్ మండలంలోని వడ్లం, కాస్లాబాద్, బేగంపూర్ గ్రామాల్లో ఎల్ ఈడీ స్క్రీన్ల ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకుడు ఎన్ఎం బాల్‌రాజ్, సర్పంచ్ ఎం.శివురాం, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చలి ఆంజనేయులు, నాయకులు సంజీవులు, మల్లుగొండ, నందు, భుషప్ప పటేల్, సంగప్ప, సలీం తదితరులు పాల్గొన్నారు. బేగంపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి షిండేను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

రిఫ్రిజిరేటర్‌ను అందజేస్తున్న కెనరా బ్యాంక్ మేనేజర్, సిబ్బంది

పాఠశాలకు రిఫ్రిజిరేటర్ బహూకరణ

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 18: సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)కింద కాస్లాబాద్ ప్రాథమిక పాఠశాలకు వాటర్ రిఫ్రిజిరేటర్‌ను శనివారం బహూకరించినట్లు స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సీఎస్ఆర్ ద్వారా పాఠశాలలకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సిబ్బంది బోయిని నర్సింహులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును

★ నిజామాబాద్ కంఠేశ్వర్ రోడ్ ధనలక్ష్మి బ్యాంక్ బిల్డింగ్ 1st ఫ్లోర్‌లో 2000 Sft. 2nd ఫ్లోర్‌లో 1000 Sft. కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 98483 45050
NTZ-318488

CHANGE OF NAME

★ I, GUDALA RADHA D/O GUDALA PEDDA BHUMANNA, H.No:5-23, Mamidipally, Makloor (Mdl) ,Nizamabad (D). Changed My SurName / Name As VACHAR SANGEETHA W/O VACHAR NARSAIAH
NTZ-318669

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE

★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.